
## ఈ వారం కథ

కే.వి.యస్.వర్మ

●● ప్రభుత్వం కళ్ళు తెరిచింది. కానీ కళ్ళు మూసుకున్నట్టే వుంది. బడుగు వర్గం చూపు కోల్పోయింది. అయినా గుడ్డికన్ను మూసినా తెరచినా ఒకటే అన్నట్టుంది. లాభాలపై చూపే తప్ప ప్రజల కష్ట నష్టాల మీద దృష్టి లేని ప్రభుత్వం కురిపించేది మొసలి కన్నీరే! ఎక్స్ప్రెగేషియా

# అంతా మామూలే




గోవిందు కళ్ళు తెరిచాడు. కానీ కళ్ళు మూసుకున్నట్టే వుంది.

* * *

కళ్ళు నులుపుకుంటూ గోవిందు మంచం మీంచి లేచాడు. గుడిసె తడిక తీసి బయటకు చూశాడు.

చలి జివ్వుమంది. మంచు ఇంకా మందంగానే వుంది.

గోవిందు పళ్ళపొడి పొట్లం, మగ్గుతో నీళ్ళు తీసుకుని గుడిసె బయటకు వచ్చాడు. ముఖం కడుక్కున్నాడు. కాలకృత్యాలు పూర్తయ్యాక, వణికిపోతూ స్నానం ఎలాగో ముగించాడు.

అంతలో రావమ్మ టీ కాచి తెచ్చింది. గోవిందు ఊదుకుంటూ టీ తాగి, గబగబా బట్టలేసుకుని సైకిల్ స్టాండ్ తీసి

"ఫ్యాక్టరీకెళ్ళొస్తాను" అన్నాడు.

"బేగా వచ్చెయ్యి"

"అలాగే" నన్నట్టు తలూపి గోవిందు సైకిలెక్కాడు.


సైకిలు తొక్కుతుంటే చలికి గోవిందు కాళ్ళూ, చేతులూ వణుకుతున్నాయి. దూరం ఎంతకీ తరగడం లేదు. సైకిల్ని అడ్డదారికి మళ్ళించాడు. నేషనల్ హైవే మీద వెళ్తే పదిమైళ్ళు తొక్కాలి. అదే అడ్డదారి నయితే మూడు మైళ్ళ దూరం తగ్గుతుంది. మంచి రోడ్డు కాకపోయినా ఆ దారిన వెళ్తాడు. వచ్చేటప్పుడు మాత్రం చీకటవుతుంది కనుక దూరమైనా నేషనల్ హైవే మీదే వస్తాడు.

'ఏం బతుకో. ఇలా ఎన్నాళ్ళో. ఇంత చీకటితో బయల్దేరితేనేగానీ తను ఫ్యాక్టరీ టైముకందుకోలేడు. మళ్ళీ చీకటి పడ్డాకే ఇంటికెళ్ళడం. తనూ కొడుకూ కష్టపడుతున్నా సంసారం కటాకటీ అయిపోతోంది. కొడుక్కి చదువచ్చినా

# కైనెటిక్
## వాషింగ్ మెషిన్

రోజంతా ముగ్గురు పనిమనుషులు ఉతికే బట్టల్ని ఒక్క గంటలో ఉతుకు తుంది.

కైనెటిక్ బట్టల్ని ఉతకడానికి బ్రహ్మాండమైన యంత్ర పరికరం



ప్రత్యేకతలు :
★ ఫైబర్ గ్లాస్ బాడీ.
★ 24 నెలల షరతులు లేని వారంటీ
★ అతి తక్కువ కరెంట్ ఖర్చు
★ జపాన్, టైమర్‌తో ఆటోమేటిక్ ఆపరేషన్ సౌకర్యం

అందమైన, ఆకర్షణీయమైన రంగుల్లో, 4 రకాల మోడల్స్‌లో లభిస్తాయి. ప్రసిద్ధి చెందిన డీలర్ల అందరి వద్దా లభించును.

**KINETIC-**
**The Right Washing Machine**

MARKETED BY :
**KINETIC MARKETING ASSOCIATES**
7-148/2 ADJOINING HARSHA SUPER MARKET
HABSIGUDA, HYDERABAD 500 007
Ph : 853397

**KINETIC-**
- WASHING MACHINE
- KITCHEN MACHINE
- AIR COOLER

OTS/KM/1091CR


బావుణ్ణు' అనుకున్నాడు గోవిందు.

చలిలో కూడా గోవిందుకు చెమట పట్టేసింది. చేత్తోనే ముఖం తుడుచుకున్నాడు. పెరిగిన వార్రోజుల గడ్డాన్ని నిమురుకున్నాడు. దూరంగా ఫ్యాక్టరీ బిల్డింగు కనపడగానే 'అమ్మయ్య దగ్గరకొచ్చేశాం' అనుకున్నాడు.

ఫ్యాక్టరీ గేటు దగ్గర సైకిలు దిగి స్టేండులో పెట్టి తాళం వేశాడు. గబగబా సెక్యూరిటీ రూమ్‌లో కెళ్ళి సంతకం చేశాడు. ఫ్యాక్టరీ సైరన్ కూసింది.

జేబురుమాలుతో ముఖం తుడుచుకుని నిక్కరు జేబులో దాన్ని పెట్టుకుని తను పనిచేసే హాలులోకి వెళ్ళాడు. అక్కడి యంత్రాలు మేల్కొన్నాయి. అంత వరకు అక్కడ ఏలిన మౌనం పారిపోయింది.

యంత్రాల చప్పుళ్ళతో ఆ ప్రాంతమంతా మారుమోగిపోయింది. ఆ యంత్రాల మధ్య గోవిందు కూడా ఓ యంత్రమయిపోయాడు. వాటితో పోటీ పడాలి. యంత్రాల్లాగే గోవిందుకూ పని ఎగ్గొట్టే తంత్రాలు తెలీవు.

గోవిందు ఎనిమిదేళ్ళ క్రితం ఈ పట్నం వచ్చాడు. పల్లెటూర్లో కాయకష్టం చేసుకుంటూ వలభై ఏళ్ళ వయసులో గత్యంతరం లేక పుట్టిన వూరు విడిచి పెట్టాడు. వరసగా మూడు పంటలు అతివృష్టీ, అనావృష్టిలకు నాశనమైపోవడంతో ఆ ఊళ్ళో పని దొరకడమే గగనమైపోయింది. దాంతో రెక్కాడితేగాని డొక్కాడని మరికొందరితో కలిసి పట్నం వచ్చాడు. ఎక్కడేపని దొరికితే అది చేశాడు. తర్వాత రెండేళ్ళ క్రితం క్యాజువల్ లేబర్‌గా ఈ ఫ్యాక్టరీలో చేరాడు.

సాయంత్రం అయిదు గంటలయింది. చీకటి పడిపోయింది. ఫ్యాక్టరీ సైరన్ కూసింది. గోవిందు గేటు దాటేడు. జైలు గేటు నుంచి బయటికొచ్చినట్టుగా ఫీలయ్యాడు. సైకి లెక్కాడు. ఒళ్ళంతా హూనమయినట్టుంది. రోజూ అంతే. మందుల షాపుకెళ్ళి రోజూలానే తనక్కావలసిన మందు కొనుక్కుని నిక్కరు జేబులో పెట్టుకున్నాడు. ఇంటికెళ్ళేటప్పటికి ఏడున్నరయింది.

పొద్దుట నుంచి బోసిపోయిన గుడిసెలన్నీ కిరసనాయిలు దీపాలతో పనుల నుంచి తిరిగొచ్చిన కూలీలతో కళకళలాడుతున్నాయి.

గోవిందు కాళ్ళూ, చేతులూ కడుక్కుని గుడిసె చీడీ మీద కూర్చున్నాడు. గ్లాసూ, నీళ్ళూ తెమ్మని కేకేశాడు. రావమ్మ తెచ్చి పెట్టింది. జేబులోంచి మందు సీసా తీసి, గ్లాసులో పోశాడు. మిగతా ఖాళీని నీళ్ళతో నింపి రెండు గుక్కల్లో తాగేశాడు.

"ఇవేళ కూరేంటే"

"నాలుగు వెత్తళ్ళుంటే పులుసు చేసేను" అంది రావమ్మ.

గోవిందు నోరూరింది. అన్నంలో పులుసు కలుపుకుని ఇష్టంగా తిన్నాడు. ఇంకాస్త తిందామని వుంది. అడగలేక పోయాడు. ఎంటే "ఇంకొంచెం వేయనా" అని రావమ్మే అడుగుతుంది. అడగలేదంటే కొడుక్కి వుంచింది తప్ప అదనంగా లేదన్నమాటే. చెయ్యి కడుక్కుని గోవిందు మంచమెక్కాడు. మత్తుగా వుంది. కొద్ది నిమిషాల్లో నిద్రపోయాడు. ఆ సుఖ నిద్ర కోసమే, మర్నాడు పనికి శరీరం సహకరించడం కోసమే గోవిందు, ఇంకా అనేక మంది కూలీలు ఆ మందు తాగుతారు.

రాత్రి పన్నెండు గంటలయింది. గోవిందుకు మెలకువ వచ్చేసింది. కడుపులో తిప్పింది. కళ్ళు మూసుకున్నాడు. వికారం ఎక్కువయింది. మంచం మీంచి లేచి గుడిసె బయటికొచ్చాడు. వాంతయిపోయింది. ముఖం కడుక్కుని మంచం దగ్గరకు రాబోతుంటే మళ్ళీ వాంతఖుంది. ఆయాసం. పక్కకి చూశాడు. తనలాగే చాలా మంది వాంతులు చేసుకుంటున్నారు. గుడ్డి వెన్నెల్లో ఒకర్ని మరొకరు చూసుకున్నారు.

'ఏవిటే, అందరికీ ఇలా అవుతున్నాయి' అని ఒకడికి అనుమానం వచ్చింది. ఆవెంటనే భయమేసింది. కొందరు స్పృహ తప్పి పడిపోయారు. కొందరు గేగులు ఉండచుట్టుకు పోయినట్టు మెలితిరిగి పోయారు.

* * *

ఆసుపత్రి బెడ్ మీద కూర్చున్న గోవిందుకి కళ్ళు తెరిచినా ఏమీ కనిపించకపోవడంతో మొదట ఏమీ బోధపడలేదు. పరిస్థితి తెలిసేక దుఃఖం వచ్చేసింది. ఎండుటాకులా గిలగిలలాడిపోయాడు. కొడుకు చెబుతుంటే వింటూ "అయ్యో, అయ్యయ్యో" అనుకుంటూ కన్నీళ్ళు కారుస్తున్నాడు. అతనితోపాటు మరో ఎనిమిది మంది అంధులయ్యారు. రెండొందల మంది చని పోయారు. ప్రయాణం చేయాల్సిన నూరేళ్ళ దూరం తగ్గిపోయింది. కల్తీ మందే అందుకు కారణమని తెలిసి గోవిందు విలవిల లాడిపోయాడు. చౌకగా వస్తోందని దాన్ని తాగడంవల్లే ఇంత ముప్పు వచ్చిందని పదే పదే అనుకున్నాడు.

కొడుకూ, తనూ కష్టపడుతుంటేనే బతుకింత భారంగా వుంది. ఇక కొడుకు సంపాదన మీదే బతకాలనే ఆలోచన రాగానే గోవిందు పెద్దగా ఏడ్చేశాడు.

ఆ ఆస్పత్రి—రోగుల రోదనలతో చుట్టుపక్కల ఓదార్పులతో నిండిపోయింది.

చనిపోయిన వాళ్ళ కుటుంబాలకు వెయ్యేసి చొప్పునా, అంధులైన వాళ్ళకు అయిదొందల చొప్పునా ఎక్స్‌గ్రేషియా వస్తుందని తెలిసి గోవిందు నిట్టూర్చాడు. నిజానికి తనవంటి వాళ్ళకే ఎక్కువ ఇవ్వాలనుకున్నాడు.

"ఇంకెలారా" అన్నాడు గోవిందు కంపిస్తున్న స్వరంతో కన్నీళ్ళు తుడుచుకుంటూ, ముందు బతుకు తలుచుకుంటూ.

కొడుకు బదులివ్వలేక పోయాడు.

* * *

విక్రమ్ సిన్హా గ్లాసులోని విస్కీ సిప్ చేసి గట్టిగా సిగరెట్ దమ్ము లాగాడు. ఇంద్రభవన్ లోని ఓ మారుమూల గదిలో వున్నాడతను. గది గోడలకు అందమైన పెయింటింగ్స్ వేలాడుతున్నాయి. సృష్టిలోని ఆడతనం మీద కసితోనో, పిచ్చితోనో వేసినట్టున్నాయి అవి. లేదా అలాంటి పెయింటింగ్సనే కసితోనో, పిచ్చితోనో కొనే వాధులుంటారని వ్యాపార దృష్టితో వేసినట్టున్నాయి అవి. అతని ముందున్న టేబుల్ మీద సగం ఖాళీ అయిన వేట్ 69 విస్కీ సీసా వుంది. దాని పక్కనే ఐస్ క్యూబ్స్ బాక్స్, కార్క్ సోడాలు, జీడిపప్పు ప్లేటు వున్నాయి.

విక్రమ్ సిన్హా తనకు తెలిసిన అధికార్లకూ, సెక్రటరీలకూ అప్పటికే ఎన్నో ఫోన్లు చేశాడు.

వాళ్ళంతా అతని కంపెనీ నిర్వహణకు సంబంధించి ఎంతో డబ్బు తిన్నవాళ్ళే. మందుల కంపెనీ మీద పెద్దగా లాభాలు రావడం లేదని కొంత కాలంగా ఆ మందులో మామూలుగా కలపాల్సిన ఆల్కహాల్ కంటే ఎక్కువ మోతాదు కలపడమే కాకుండా మిథైల్ ఆల్కహాల్ కూడా జోడించి తయారు చేయిస్తున్నాడు. తక్కువ ఖర్చుతో ఎక్కువ కిక్కిస్తుండడంతో పేదవాళ్ళు ఆ మందుకు బాగా అలవాటు పడ్డారు. లాభాలు బాగా పెరిగాయి. విక్రమ్ సిన్హాకు మరింత లాభం సంపాదించాలనిపించింది. సీసాల సైజు తగ్గించి మిథైల్ ఆల్కహాల్ మోతాదు మరింత ఎక్కువ కలిపించాడు ఈసారి.

'అదే తన కొంప ముంచింది' అనుకున్నాడు విక్రమ్‌సిన్హా గ్లాసులో విస్కీ పోసుకుంటూ.

కల్తీ మందు దుర్ఘటనకు సంబంధించి తనను అరెస్టు చెయ్యడానికి పోలీసులు రాబోతున్నారని తెలియగానే ఇంటి నుంచి పారిపోయి మిత్రుడి ఇంట్లో తలదాచుకున్నాడు విక్రమ్ సిన్హా. కంపెనీ ఉద్యోగుల్లో కొందరిని అరెస్టు చేసి తీసుకుపోయారు.

* * *

''ఏవయ్యా ఔషధాలమ్మే షాపుల్లో ఆల్కహాల్ అమ్ముతుంటే కళ్ళు మూసుకుని వుందా మన డిపార్టుమెంటు''

''......''

''మాటాడవేం''

''సార్. అమ్మే ప్రతి సీసానూ తణికీ చెయ్యడం ఎవరికైనా సాధ్యమా సార్. మీకు తెలీందేముంది సార్''

''సరే సరే. మరి మీరేం చర్యలు తీసుకున్నారు. ప్రతి పక్షాల ప్రశ్నలతో నేనిక్కడ చచ్చిపోతున్నాను''

''కొంత మందిని అరెస్టు చేశాం సార్. కంపెనీ యజమాని పరారయ్యాడు సార్. వెదుకుతున్నాం సార్''

## అమెరికా కార్టూన్




అమెరికాలో స్థిరపడిన తెలుగువారి నుంచి ......

''పాపం విక్రమ్ సిన్హా ఏం చేస్తాడయ్యా. ఉద్యోగులు పాళ్ళు తప్పు కలిపారట. ఇంకేం చర్యలు తీసుకుంటున్నారు.''

''హెల్త్ డిపార్టుమెంటుకూ, ఎక్సైజ్ డిపార్టుమెంటుకూ ఈ కేసును బదిలీ చేస్తున్నాం సార్''

''గుడ్, గుడ్. ప్రొసీడ్'' అని మంత్రి ఫోను పెట్టేశాడు.

''అమ్మయ్య'' అనుకుంటూ పోలీసు కమిషనర్ విశ్రాంతిగా కుర్చీకి జేరబడి కళ్ళు మూసుకున్నాడు.

''ఫలానా తేదీన డ్రగ్ ఇన్‌స్పెక్టర్, స్పెషల్ స్క్వాడ్ తణికీ చేసినప్పుడు సీసాలు సవ్యంగానే వున్నాయి. దుర్ఘటనకు కారణమైన సీసాలు తమ తణికీ తర్వాత తయారుచేసి అమ్మారు. ఆ సీసాలను తాజాగా తణికీ చేసి స్వాధీన పర్చుకున్నాం'' అని హెల్త్ డిపార్టుమెంటు పేర్కొంది.

''ఆ కంపెనీ వాళ్ళకు ఎప్పట్లానే వాళ్ళ కోటా మేరకే ఆల్కహాల్ సరఫరా చేశాం. దుర్ఘటనకు ముందు మేం తణికీ చేసినప్పుడు కల్తీ మందుల సీసాలు ఒక్కటీ కనిపించలేదు. అంత ఆల్కహాల్ వాళ్ళకెలా లభ్యమయిందో పరిశోధిస్తున్నాం'' అని ఎక్సైజ్ డిపార్టుమెంటు ఒక పత్రం రూపొందించింది.

సంబంధిత డిపార్టుమెంటుల అశ్రద్ధ కానీ, తప్పుకానీ లేదని విచారణలో తేలింది. కంపెనీ యజమాని దోషం కూడా లేదని తేటతెల్లమయింది. ఆ కంపెనీ కెమిస్టు నిర్లక్ష్యం వల్లే అంతటి ప్రమాదం జరిగిందని రుజువయింది.

కెమిస్టుకు రెండేళ్ళ జైలు శిక్ష పడింది. విక్రమ్ సిన్హా పంపిన సొమ్ము కెమిస్టు కుటుంబానికి అందింది.

* * *

ప్రభుత్వం కళ్ళు తెరిచింది. కానీ కళ్ళు మూసుకున్నట్టే వుంది. ▲

కోరమాండల్
సిమెంట్స్ లిమిటెడ్ వారి భీమ సిమెంట్